నీటి ఎద్దడి రానీయొద్దు : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్: వేసవిలో తాగు నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు పీఏబీఆర్ డ్యామ్ వద్ద ఏర్పాటు చేసిన సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల శుద్ధి కేంద్రాలను తనిఖీ చేశారు. పీఏబీఆర్‌లో మోటార్లను చేసిన మోటార్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోటార్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించాలని, వేసవి సమయంలో అదనపు మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో ఇతర తాగునీటి పథకాలకు కేటాయించిన అదనపు మోటార్లను వినియోగించుకోవాలన్నారు. శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి ప్రాజెక్టు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి విజ్ఞప్తి మేరకు పీఏబీఆర్ కుడి కాలువ వద్ద పార్కు నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ బాషా, కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ హరినాథ రెడ్డి, సత్యసాయి ప్రాజెక్టు డీఈ రామారావు, ఏఈ భార్గవ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జవహర్, హెచ్ఎల్సీ ఈఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పప్పు,చిరుధాన్యాల సబ్సిడీ ఖరారు

30 శాతం రాయితీతో పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్‌కు పప్పుధాన్యాలు, చిరుధాన్యాల విత్తనాల సబ్సిడీ ధరలు ఖరారయ్యారు. 30 శాతం సబ్సిడీతో విత్తనాల ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. మినుములు కిలో అమ్మకం ధర రూ.117.50 కాగా, 30 శాతం సబ్సిడీ అంటే కిలోపై రూ.35.25 ఇవ్వనున్నారు. రైతు కిలోకు రూ.82.25 చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు కిలోల చొప్పున ఒక్కో ప్యాకెట్ ఉంటుంది. అర ఎకరానికి ఒక ప్యాకెట్ చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాలకు పది ప్యాకెట్లు సబ్సిడీతో ఇవ్వనున్నారు. పియు-31, ఎల్‌బిజి-752, ఐపియు 2-43, టిబిజి-104 రకాలు పంపిణీ చేయనున్నారు. పెసలు ఐపిఎం2, -14, ఇతర రకాలు కిలో ధర రూ.117.50 సబ్సిడీ రూ.35.25 సబ్సిడీ ఇవ్వనున్నారు. రైతు రూ.82.25 కిలో చొప్పున ఇవ్వనున్నారు. కందులు ఎల్‌ఆర్‌జి-52, ఐసిపిఎల్-87119 కిలో రూ.111.14 చొప్పున సబ్సిడీ రూ.33.42 ఇవ్వనున్నారు. రైతు వాటాగా రూ.77.89 కిలోకు చెల్లించాలి. ఐసిపిహెచ్-2740 పూర్తి ధర రూ.128 కిలో పూర్తి ధరకాగా రూ.38.40 సబ్సిడీ ఇవ్వనున్నారు. రూ.89.60 కిలోకు రైతు వాటాగా చెల్లించాలి. నాలుగు కిలోలు, రెండు కిలోల ప్యాకెట్లు అర ఎకరానికి ఒకటి, ఐదు ఎకరాలకు అవుతే పది ప్యాకెట్లు పంపిణీ చేయనున్నారు.

50 శాతం సబ్సిడీతో చిరు ధాన్యాలు

చిరుధాన్యాలకు సబ్సిడీని కొంత పెంచారు. 50 శాతం సబ్సిడీతో చిరుధాన్యాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొర్ర ఎస్ఐఎ-3156 రకం పూర్తి ధర కిలోకు రూ.67.50 కాగా 50 శాతం సబ్సిడీతో అంటే సబ్సిడీ రూ.33.75 కాగా రైతు వాటా ధర రూ.33.75. ఇక రాగికి ఇంద్రావతి రకం ఇవ్వనున్నారు. దీనికి కూడా 50 శాతం సబ్సిడీతో ఇవ్వనున్నారు. దీని ధర కూడా కిలో రూ.69.50 కాగా, సబ్సిడీ రూ.34.75 కాగా ,రైతు తన వాటాగా రూ.34.75 చెల్లించాల్సి ఉంది. ఇవి రెండు కిలోల ప్యాకెట్లను ఒకటి నుంచి ఐదు వరకు ఇవ్వనున్నారు. వీటితోపాటు సాములు, అరికెలు, ఊదలు, అండుకొర్ర తదితర చిరు ధాన్యాలను పంపిణీ చేయనున్నారు. వీటి కేటాయింపులు కూడా ఇది వరకే జరిగి ఉన్నాయి. వీటితోపాటు వరి ధాన్యం కూడా పంపిణీ చేయనున్నారు. వరిధాన్యం అర ఎకరానికి అయితే 25 కిలోలు, 30 కిలోల ప్యాకెట్ అర ఎకరానికి ఒకటి, ఐదు ఎకరాలకు గరిష్టంగా నాలుగు ప్యాకెట్లు అందజేయనున్నారు. ఈ విత్తన పంపిణీకి అధికారులు వేరుశనగతోపాటే ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ తరువాతే పంపిణీ

రైతు భరోసా కేంద్రాల్లో వీటిని కూడా రిజిస్ట్రేషన్‌ను ముందుగానే రైతులు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వేరుశనగ పంటకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఇక పప్పుధాన్యాలు, చిరుధాన్యాలకు సంబంధించి కూడా అదే పద్ధతుల్లో సాగు విస్తీర్ణం బట్టి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు తమవాటా డబ్బులను చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఆయా గ్రామాల పరిధిలోనే పంపిణీ చేయనున్నారు.

సివిల్స్‌లో కదిరి విద్యార్థికి 270వ ర్యాంక్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణానికి చెందిన విద్యార్థి సివిల్స్‌లో సత్తా చాటాడు. కదిరికి చెందిన బొల్లం ఉమామహేశ్వర్ రెడ్డి 270 ర్యాంక్ సాధించారు. తండ్రి రాజశేఖర్ రెడ్డి కదిరి బాలికల జూనియర్ కాలేజీలో అధ్యాపకుడిగా, తల్లి పద్మావతి ప్రభుత్వ పాఠశాల్లో ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఉమామహేశ్వరరెడ్డి 2016లో హైదరాబాద్ లో ఐఐటీలో బీటెక్ పూర్తి చేశాడు. ఇటీవల జరిగిన సివిల్స్ పరీక్ష రాసి 270వ ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ అమేజాన్ కంపెనీలో మూడు సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. ఇక్కడ ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు చదువుకుంటూ అందులో 270వ ర్యాంకు సాధించాడు.

తల్లిదండ్రులతో ఉమామహేశ్వరరెడ్డి

ఉమామహేశ్వరరెడ్డి

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ షురూ

◆నేటి నుంచి దరఖాస్తుల ఆహ్వానం

◆డిఇఒ ఎం.సాయిరామ్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల బదిలీలు నిర్ణీత తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరామ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

బదిలీల షెడ్యూల్:

ఈనెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 25 నుండి 27వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన, 28 నుంచి 29 వరకు ప్రొవిజనల్ సీనియార్టీ జాబితా విడుదల, 30న అభ్యంతరాల స్వీకరణ, 31, జూన్ 1 వరకు అభ్యంతరాల పరిష్కారం, జూన్ 2 నుండి 3 వరకు వెబ్‌సైట్‌లో అర్హత పాయింట్లతో పాటు ఫైనల్ సీనియారిటీ జాబితాలను పొందుపరచడం, 4న ఖాళీల చూపడం, 5 నుండి 8 వరకు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఆన్లైన్లో ఆప్షన్ ఇవ్వడం, 9 నుంచి 11 వరకు జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒకే పాఠశాలలో 5 సంవత్సరాలు పూర్తయిన ప్రధానోపాధ్యాయులు, 8 సంవత్సరాలు పూర్తయిన ఇతర ఉపాధ్యాయులందరూ తప్పని సరిగా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్ప్లస్ అయిన ఉపాధ్యాయులు పాఠశాలలో సబ్జెక్టు కన్సర్న్ పాఠశాల సహాయకులందరూ తప్పని సరిగా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అసంబద్ధమైన, తప్పుడు ధ్రువపత్రాలు ఏవైనా సమర్పిస్తే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

నేటి నుంచి ఏపీ ఐసెట్-23 పరీక్షలు

◆నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

◆ఏపీ ఐసెట్-23 ఛైర్మన్ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, ఏపిఎస్‌సిహెచ్ఇ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీఐసెట్-23 పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి, ఏపీఐసెట్-23 ఛైర్మన్ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో 24వ తేదీ బుధవారం నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పరీక్షకు 24,298 మంది విద్యార్థినులు, 24,864 మంది బాలురు దరఖాస్తు చేసుకున్నారన్నారు. రెండు రాష్ట్రాల్లో పరీక్ష కోసం 111 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9:00 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3:00 గంటల నుండి 5:30గం॥ల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. 200 ప్రశ్నలకు 150 నిమిషాల్లో సమాధానాలు రాయాల్సి ఉంటుందన్నారు. అన్ని ప్రశ్నలకు నాలుగు బహుళ ఎంపిక సమాధానాలు ఉంటాయన్నారు. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారికి అందిన హాల్‌టికెట్లలో వివరాలు సరిగా ఉన్నావో లేదో పరిశీలించుకోవాలన్నారు. ఏదైనా వ్యత్యాసం ఉంటే ఏపీఐసెట్-2023 హెల్ప్ లైన్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. హాల్‌టికెట్ లేని విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతించరన్నారు. అభ్యర్థులు గుర్తింపు కార్డు కోసం పాస్‌పోర్టు, ఓటరుకార్డు, ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లో ఏదో ఒకటి తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవీ తీసుకురాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పి.మురళీకష్ణ, ఎవి.రమణ, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘునాథరెడ్డి, డాక్టర్ కె.రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితో ఏపీ ఈఏపీసెట్ పరీక్షలు విజయవంతం

◆23న ఇంజినీరింగ్, 24న అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీ విడుదల

◆ఏపీ ఈఏపీసెట్-23 ఛైర్మన్ రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు, ఎపి.ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ ఈఏపీ సెట్ సమిష్టి కషితో విజయవంతంగా మంగళవారం నాటితో ముగిసిందని ఈఏపీసెట్ ఛైర్మన్ రంగజనార్ధన, కన్వీనర్ శోభాబిందు తెలిపారు. పరీక్షల నిర్వహిణకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు తొమ్మిది సెషన్స్‌లో పరీక్షలు జరిగాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్(ఎంపీసీ) విభాగం పరీక్షలకు 2,24,724 మంది, ఈనెల 22నుంచి 23 వరకు నాలుగు సెషన్స్ లో జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్(బైపీసీ) ప్రవేశ పరీక్షలకు 90,573 మంది హాజరు అయినట్లు తెలిపారు. 23 రాత్రి ఎనిమిది గంటలకు ఇంజినీరింగ్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల చేస్తామన్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ ప్రవేశ పరీక్షల ప్రాథమిక కీని 24వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని చెప్పారు. ఆంధ్ర,తెలంగాణలో కలిపి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ పరీక్షలకు 3,38,738 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 3,15,297 మంది హాజరు అయ్యారని తెలిపారు. 93.38 శాతం హాజరు నమోదు అయ్యిందన్నారు. ఈఏపీసెట్-23 పరీక్షలు విజయవంతం కావడంలో ఉద్యోగుల అందరి సమిష్టి కషి ఉందన్నారు.

జూన్ 12 లోపు నాడు- నేడు పనులను పూర్తి చేయండి

డిఇఒ ఎం.సాయిరామ్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులను జూన్ 12వ తేదీ లోపు పూర్తి చేయాలని డిఇఒ ఎం.సాయిరామ్ ఎంఇఒలకు ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని జిల్లా సైన్‌సెంటర్‌లో ఎంఇఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో నాడు-నేడు రెండో విడత పనులను జూన్ 12వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25వ తేదీ నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జేవీకే-4ను పరిశీలించి పాఠశాలలు పున:ప్రారంభం అయ్యే రోజు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ స్కూల్ పిల్లల్లో ఐదేళ్ల పూర్తయిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అనంతరం జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రికలు, కరపత్రాలను ఎంఇఒలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసి గోవింద నాయక్, డివైఈఓలు పద్మప్రియ, శంకరప్రసాద్, ఎంఈవోలు పాల్గొన్నారు.

'ఉపాధి'ని కాపాడుకుందాం

25న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరండి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ చట్టంలో తీసుకొచ్చిన నూతన విధానాల వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రెండు పూటలా పని రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్స్ 40శాతం, వంద రోజులు పూర్తి చేసిన కుటుంబానికి అదనంగా వంద రోజులు పనులు కల్పించాలని, పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆన్‌లైన్ మస్టర్‌ను రద్దు చేసి పాత పద్ధతిని అమలు చేయాలని, ప్లే షిప్‌లు ఇవ్వాలని, క్షేత్రస్థాయి మేట్లకు స్మార్ట్‌ఫోన్ల ఖర్చు నిమిత్తం రూ.5పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గునపం గడ్డపార, గంప, గునపం తట్టేదానికి రూ.60, పనిముట్లు, మెడికల్ కిట్లు, నీరు, నీడ కోసం టార్పాలిన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 25న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాలో పెద్దఎత్తునా కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుంకన్న, ఎర్రిస్వామి, ఈశ్వరయ్య, ముత్యాలు, గంపమల్లయ్య, ఆంజనేయులు, కుళ్లాయప్ప, రామాంజనేయులు, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

బుక్కరాయసముద్రం : ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడంలో భాగంగా ఈనెల 25న కలెక్టరేట్ ఎదుట ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం మండలంలోని ఉపాధి కూలీలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో లేనిపోని నిబంధనలు తీసుకొచ్చి కూలీల కడుపు కొడుతోందన్నారు. వెంటనే చట్టంలో నూతన విధానాలను ఉపసంహరించుకుని కూలీలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.సం అధ్యక్షులు పుల్లయ్య, మండల కార్యదర్శి ఎ.నాగలింగమయ్య, కార్యకర్తలు వెంకట్రాముడు, నారాయణస్వామి, చిన్న నారాయణస్వామి, లక్ష్మీ, నీరజ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు

ఉమ్మడి రాష్ట్ర సిఐటియు మాజీ అధ్యక్షులు సత్యనారాయణకు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైందని సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఉమ్మడి రాష్ట్ర సిఐటియు మాజీ అధ్యక్షులు కామ్రేడ్ సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని గణేనాయక్ భవన్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ సిఐటియు ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా 1970 నుంచి 2022 వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 19 సంవత్సరాల వయసులోనే నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని కొనిడారు. కార్మికుల జీవితాల్లో వెలుగు నింపడానికి ఉద్యమాలను ఆయుధంగా చేసుకున్నారన్నారు. ఈ క్రమంలోనే సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశంఖం పూరించడంలో ఆధ్యుడిగా నిలిచారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, వరలక్ష్మి, అజాం, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, చంద్ర, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సత్యనారాయణకు నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-అనంతపురంకలెక్టరేట్

ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న జీసెస్‌నగర్‌లోని నారాయణ పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్‌బి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పాపిరెడ్డిపల్లి పృథ్వీ, సురేష్‌యాదవ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెట్టి అక్రమ అడ్మిషన్లకు పాల్పడటం బాధాకరమన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని నారాయణ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నరేష్, మను, ధనుష్, ప్రవీణ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు వేధిస్తున్నారంటూ...

యువకుడి ఆత్మహత్యాయత్నం

సెల్ఫీ వీడియో తీసుకుని వాస్మోల్ తాగిన వైనం

యువకుని పరిస్థితి విషమం... ఐసియులో చికిత్స

కౌన్సెలింగ్ కోసమే రమ్మన్నాం.. : ఎస్ఐ

ప్రజాశక్తి-శింగనమల

'ఇంటి వద్ద ఘర్షణ విషయంలో పోలీసులు తనను అకారణంగా వేధిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను'.. అంటూ సెల్ఫీ వీడియో తీసుకుని ఓ యువకుడు వాస్మోయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తరిమెల గ్రామానికి చెందిన దంపతులు వెంకటేష్, సరస్వతి ఇంటికి ఎదురుగా గంపమలయ్య, సులోచన కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య తరచూ గొడలు జరుగుతుండేవి. గతంలో ఇంటి ముందు నీరు పారే విషయంలో ఘర్షణ జరిగింది. ఈ వివాదం స్టేషన్ వరకూ వెళ్లింది. ఈ ఘర్షణకు సంబంధించి పదో తరగతి చదువుతున్న వెంకటేష్, సరస్వతి కుమారుడు రాజేష్‌పైనా పోలీసు కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఈ రెండు కుటుంబాల మధ్య మరోసారి ఘర్షణ జరిగింది. అక్కడితో ఆగకుండా గంపమలయ్య మధ్యాహ్నం అతని బంధవులను తీసుకొచ్చి మరోసారి వెంకటేష్‌తో గొడవపడ్డారు. ఈ గొడవలో రాజేష్‌పై దాడి జరిగింది. దీంతో రాజేష్, కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సాయంత్రం 4 గంటలకు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని గంపమల్లయ్య కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేశాడు. అయితే పోలీసులు రాజేష్ ఫిర్యాదు తీసుకోకపోవడంతో స్టేషన్ వద్దే వేచి ఉన్నాడు. ఇదిలాఉండగా గంపమల్లయ్య సాయంత్రం 6 గంటలకు వైసిపికి చెందిన ఓ ముఖ్య నాయకునితో మండలంలోని పోలీసు ఉన్నతాధికారిపై ఒత్తిడి తీసుకొచ్చి రాజేష్‌పై అత్యాచారయత్నం కేసు నమోదు చేయించాడు. ఈ కేసును తీసుకున్న పోలీసులు రాజేష్‌ను స్టేషన్‌లో విచక్షణా రహితంగా కొట్టించారని అతని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అనంతరం రాత్రి 9గంటల సమయంలో రాజేష్‌ను పోలీసులు ఇంటికి పంపారు. మంగళవారం ఉదయం మరోసారి పోలీస్‌స్టేషన్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు. మంగళవారం తీవ్ర భయాందోళనకు గురైన రాజేష్ ఉదయం 8.30 గంటలకు ఓ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అందులో తెలిపాడు. తన చావుకు ఎదురింటి గంపమల్లయ్య కుటుంబ సభ్యులు, పోలీసులు కారణమని అందులో పేర్కొన్నాడు. సెల్ఫీ వీడియో తీసుకుంటూనే సూపర్ వాస్మోల్ తాగాడు. ఈ వీడియోను వాట్సాప్ ద్వారా బంధువులకు పంపడంతో వారు తల్లిదండ్రులకు సమాచారం చేరవేశారు. వెంటనే తల్లిదండ్రులు, బంధువులు 108 ద్వారా రాజేష్‌ను చికిత్స నిమిత్తం అనంతపురం పెద్దాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాజేష్ పరిస్థితి విషమంగా ఉందని, ఐసియులో చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేష్

కౌన్సెలింగ్ కోసమే రమ్మన్నాం.. : ఎస్ఐ బాలకష్ణయ్య

రాజేష్‌పై గతంలో కేసు నమోదై ఉండటంతో కౌన్సెలింగ్ నిమిత్తం స్టేషన్‌కు పిలించాం. సోమవారం నాడు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపాం. ఉదయం సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నాం.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జెడ్పీ సిఇఒ కె.భాస్కర్‌రెడ్డి

అనంతపురం సిటీ : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రోగాలకు దూరంగా ఉండాలని జిల్లా పరిషత్ సిఇఒ కె.భాస్కర్‌రెడ్డి సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రూరల్ గ్రామ పంచాయతీలో జెడ్పీ సిఇఒతోపాటు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు పర్యటించారు. ఇందులో భాగంగా కక్కలపల్లి మెయిన్ విలేజ్, ఇందిరమ్మ, కళావతమ్మ కాలనీల్లో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం రోడ్ల నిర్వహణ, ట్యాంకుల పరిశుభ్రత, డ్రెయినేజీల నిర్వహణ గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామ పంచాయతీకి సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పంచాయతీ కార్మికులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ, సచివాలయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ, విస్తరణ అధికారి అలివేలమ్మ, సర్పంచి గార్లదిన్నె క్రిష్ణయ్య, జడ్పిటిసి జూటూరు చంద్రకుమార్, ఎంపీటీసీ జూటూరు పెన్నోబులేసు, ఉప సర్పంచి బండి రమేష్, కక్కలపల్లి సీనియర్ నాయకులు కల్లుమడి శ్రీనివాసులు, గాండ్ల ఆదినారాయణ, గాండ్ల బయ్యప్ప పాల్గొన్నారు.

చెత్తసేకరణను పరిశీలిస్తున్న జెడ్పీ సిఇఒ, అధికారులు

ప్రజాశక్తి
www.prajasakti.com

జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవం వాయిదా

అనంతపురం సిటీ : జగనన్న ఆణిముత్యాల అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం వాయిదా పడినట్లు డిఇఒ ఎం.సాయిరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని, తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి 25న ఆఖరి గడువు

అనంతపురం సిటీ : ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25వ తేదీతో గడువు ముగియనున్నట్లు ఎపి మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎంవి.కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు జూన్ 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోనివారు cse. ap.gov.in /apms.ap. gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

In the Court of the Hon'ble Ist Addl. Junior Civil Judge: Ananthapuramu

I.A.No.108/2022 in O.S.No.547/2022

Between:
K.Rama Krishna Reddy ...Petitioner/Plaintiff
And
P.Saraswathi and others ...Respondants/Defendants

NOTICE TO RESPONDANT NO.2

R2: P.Sai Teja S/o Late P.Prasad Naidu, Resident of D.No.1-103, Ravivenkatampalli Village, Tadipatri Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 26-07-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

R.Rama Kumar, K.Nagaraju
Advocates
Anantapuramu.

In the Court of the Hon'ble Ist Addl. Junior Civil Judge: Ananthapuramu

I.A.No.109/2022 in O.S.No.550/2022

Between:
K.Sridevi ...Petitioner/Plaintiff
And
P.Saraswathi and others ...Respondants/Defendants

NOTICE TO RESPONDANT NO.2

R2: P.Sai Teja S/o Late P.Prasad Naidu, Resident of D.No.1-103, Ravivenkatampalli Village, Tadipatri Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 26-07-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

R.Rama Kumar, K.Nagaraju
Advocates
Anantapuramu.

In the Court of the Hon'ble Ist Addl. Junior Civil Judge: Ananthapuramu

O.S.No.550/2022

Between:
K.Sridevi ...Plaintiff
And
P.Saraswathi and others ...Defendants

NOTICE TO DEFENDANT NO.2

D2: P.Sai Teja S/o Late P.Prasad Naidu, Resident of D.No.1-103, Ravivenkatampalli Village, Tadipatri Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 26-07-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

R.Rama Kumar, K.Nagaraju
Advocates
Anantapuramu.

In the Court of the Hon'ble Ist Addl. Junior Civil Judge: Ananthapuramu

O.S.No.547/2022

Between:
K.Rama Krishna Reddy ...Plaintiff
And
P.Saraswathi and others ...Defendants

NOTICE TO DEFENDANT NO.2

D2: P.Sai Teja S/o Late P.Prasad Naidu, Resident of D.No.1-103, Ravivenkatampalli Village, Tadipatri Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 26-07-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

R.Rama Kumar, K.Nagaraju
Advocates
Anantapuramu.

In the Court of the IInd Addl. Junior Civil Judge: Ananthapuramu

O.S.No.753/2022

Between:
Adi Andhra Adilakshmi ...Plaintiff
And
Mandala Manjula Devi ...Defendant

NOTICE TO DEFENDANT

Mandala Manjua Devi W/o M.Srinivasa Prasad, Business, Resident of D.No.7-231, Malleswara Road, Ananthapuramu Town.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 27-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

M.B. Sirajuddin
Advocate

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

టిడిపి ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించడంతోపాటు అనధికార విద్యుత్ కోతలను నివారించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎడాపెడా విద్యుత్ ఛార్జీలను పెంచడంతోపాటు అనధికారికంగా కోతలు విధించడం బాధాకరమన్నారు. 2014లో విద్యుత్ లోటులో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత మిగులు విద్యుత్‌ను చూపించారన్నారు. అయితే జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పల : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, అనధికార కోతలను నివారించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పేరిట వినియోగదారులపై రూ.వేల కోట్ల భారం మోపడం దుర్మార్గమన్నారు. వెంటనే విద్యుత్ ఛార్జీలను తగ్గించడంతోపాటు కోతలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎర్రినాగప్ప, మాజీ జడ్పిటిసి జాఫర్, మాజీ ఎంపిటిసి రాఘవనాయుడు, నాయకులు పిట్టు రంగారెడ్డి, రాజన్న, బొగ్గు నారాయణస్వామి, సర్పంచి నాగార్జున, చంద్రబాబు, సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పిఎల్.లక్ష్మీనారాయణ, తలారి కుళ్లాయప్ప, ఉపసర్పంచి పూజారప్ప, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలు, అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎ.కొండాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ ఛార్జీలు పెంచుతూ పోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా విద్యుత్ కోతల వల్ల పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

గుత్తి : పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేస్తూ గుత్తిలో టిడిపి ఆధ్వర్యంలో ఏపీఎస్పీడీసీఎల్ ఇఇ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఆర్.హరినాథ్‌గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన జగన్ గద్దెనెక్కిన తర్వాత ప్రజలపై మరింత విద్యుత్ భారాన్ని మోపారన్నారు. తక్షణమే విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ కన్వీనర్లు బర్దివలి, రవిశంకర్‌గౌడ్, సర్పంచి భరత్‌కుమార్, ఎంపిటిసిలు ధనంజయ, నారాయణస్వామి, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు కృష్ణ, మాజీ ఎంపీపీ వీరేష్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు దిల్కాశీనా, గోవర్ధన్ గౌడ్, ఎస్ఎం.బాషా, ఇసాక్, అబ్దుల్, చిన్న పెద్దన్న, వెంకటనారాయణ,అగ్గి రాముడు, మాజీ సర్పంచులు నాగేంద్ర, వైకుంఠ, శ్రీనివాస చౌదరి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

గుత్తిలో ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం : విద్యుత్ ఛార్జీలను తగ్గించడంతోపాటు అప్రకటిత విద్యుత్ కోతలను తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం విద్యుత్ శాఖ ఇఇ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆర్జీ శివశంకర్, కొల్లాపురప్ప, నారాయణ, గోవిందరెడ్డి, నరసింహులు తదితరలు పాల్గొన్నారు.

ఉరవకొండ : విద్యుత్ కోతలు, పెంచిన ఛార్జీలను నిరసిస్తూ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్లదిన్నె : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కరెంటు కోతలను నివారించాలని తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇల్లూరు రామాంజనేయులు, పాండు, రాము, గోరకాటి వెంకటేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి-గుత్తి

వాలంటీర్ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసేందుకు వాలంటీర్ల సేవలు కీలకమన్నారు. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, ఎంపిపి జి.విశాలాక్షి, వైస్ ఛైర్‌పర్సన్లు పద్మలత, వరలక్ష్మి, వైపిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, జిల్లా

బెళుగుప్పలో వాలంటీర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

'వాలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యేలు

నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, బి.రాజకుమార్‌రెడ్డి, గురుప్రసాద్ యాదవ్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు, ఎంపిడిఒ చిత్రా శ్రీనివాసులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప : సిఎం జగన్ రాష్ట్రంలో తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి పెద్దన్న అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేయడంలో వాలంటీర్ల పాత్ర చాలా కీలకమన్నారు. దీన్ని చూసి టిడిపి అధినేత చంద్రబాబు ఓర్చుకోలేక పోతున్నారన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవా పతకాలు అందజేయడంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంపిడిఒ యాదవేంద్ర, వైసీపీ మండల కన్వీనర్ పి.శ్రీనివాసులు సింగిల్‌విండో అధ్యక్షుడు శివలింగప్ప, నాయకులు

గుత్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

త్రిలోకనాథరెడ్డి, రామాంజనేయులు, వైస్ ఎంపిపి పుష్పావతి, ఎంపిటిసి ప్రసాద్, సర్పంచులు నక్కలపల్లి రామిరెడ్డి, రమేపల్లి రమేష్, గోవింద్‌రెడ్డి, మారుతీరెడ్డి, పురుషోత్తం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : ప్రభుత్వ పథకాల అమలు వాలంటీర్ల పాత్ర చాలా కీలకంగా మారిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవా పతకాలతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ కంగారుపడాల్సిన పని లేదని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్ ప్రసాద్, ఎంఇఒ శ్రీదేవి, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే తోపుదుర్తి

అట్టహాసంగా ఫెర్రర్, వైఎస్ఆర్ కికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌కెయు విసి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఎస్‌కెయూ మెయిన్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే తోపుదుర్తి ఆధ్వర్యంలో చేపట్టిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల ద్వారా నైపుణ్యం పెరగడంతోపాటు మచి స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. అందుకోసమే జిల్లాకు ఎంతో కృషి చేసిన ఫాదర్‌ఫెర్రర్, రాష్ట్రానికి దేశంలోనే పేరు తీసుకొచ్చిన వైఎస్ఆర్ పేరుమీద క్రికెట్ టోర్నీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆకుతోటపల్లి - చిన్నంపల్లి జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్‌ను ఎస్పీ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, మండల కన్వీనర్లు, ఎంపిపి, జడ్పీటీసీ, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, అనంతపురం రూరల్ మండలం అగ్రీ అడ్వజరీ బోర్డు ఛైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి

గిరిజన హక్కులను కాలరాస్తే ఉద్యమాలు : జివిఎస్

ప్రజాశక్తి-శింగనమల

గిరిజనుల హక్కులను కాలరాస్తే మిలిటెంట్ ఉద్యమాలు చేస్తామని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జుననాయక్ హెచ్చరించారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో గిరిజన ప్రజా సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ గిరిజనుల జీవితాలు ఇంకా దర్భరంగానే ఉన్నాయన్నారు. ఇప్పటికీ కూడు, గుడ్డ, నీడ కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులునాయక్,(బాబు) బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు పట్నం నాగేష్, వైసిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రవికుమార్‌నాయక్, మండల గౌరవాధ్యక్షులు రామకృష్ణనాయక్ (శీన), ఆంజనేయులు, మండల కార్యదర్శి లోకు నాయక్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల అధికారుల దాడులు

తూకాలను పరిశీలిస్తున్న తూనికలు, కొలతల అధికారులు

ప్రజాశక్తి-కణేకల్లు

మండల పరిధిలోని గంగలాపురం గ్రామంలో తూనికలు, కొలతల అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. గ్రామంలోని రైతుల పొలాల్లో వరిధాన్యాన్ని చెక్కత్రాసుల ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేయడాన్ని గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా గుంతకల్లు డివిజన్ తూనికలు, కొలతల ఇన్స్‌పెక్టర్ శంకర్ మాట్లాడుతూ ఒక్కో రైతు నుంచి ఒక్కో బస్తా నుంచి ఐదు కిలోల ద్వారా అదనంగా వరిధాన్యం సేకరిస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో తూకాల్లో మోసం చేస్తున్న దళారులకు రూ.14 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా చెక్కత్రాసులపై తూకాలు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ఉపాధి' పనుల పరిశీలన

శింగనమల : మండలం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ నిర్మలాకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయం నేరుగా కూలీల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ఉదయాన్నే పనులు ముగించుకుని ఇళ్లకు వెళ్లాలని కోరారు. అలాగే ఎవరికైనా కూలీలను డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, ఎపిఒ శ్రీనివాసులు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్, ఎమ్మెల్యే అనంతపై అనుచిత వ్యాఖ్యలు తగవు

అనంతపురం : సిఎం జగన్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై జనసేన నాయకుడు జయరామిరెడ్డి, వీర మహిళలు ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వైసిపి మహిళా విభాగం అనంతపురం పార్లమెంటు అధ్యక్షురాలు శ్రీదేవి హెచ్చరించారు. మంగళవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనసేనలో సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ గుర్తు ఏదో కూడా చెప్పలేని మీరు తమ నాయకులను విమర్శించడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో వైసిపి మహిళా నేతలు భారతి, ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

గుంతకల్లు : పట్టణంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా సిపిఐ నాయకులు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఎట్టకేలకూ ఛైర్‌పర్సన్ భవాని, కమిషనర్ బండి శేషన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి గౌస్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఈశరయ్య, నాయకులు దేవేంద్ర, ఈరన్న, వంశీ, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములను కాపాడాలని వినతి

పెద్దపప్పూరు : మండలంలోని దళితులకు పంపిణీ చేసిన భూములను కాపాడాలని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ షర్మిలకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అమ్మదిన్నె గ్రామంలో మాదిగ రామునికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి పంపిణీ చేశారన్నారు. అయితే ఆ భూమి పక్కన ఉన్న చిక్కేపల్లి గ్రామ రైతు ఆక్రమించుకున్నాడన్నారు. వెంటనే అధికారులు స్పందించి రాముడుకు చెందిన భూమిని కబ్జాదారుడి నుంచి కాపాడి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జీవో 117ను రద్దు చేయాలి : ఎపిటిఎఫ్

అనంతపురం కలెక్టరేట్ : గ్రామీణ విద్యారంగాన్ని దెబ్బతీసే జీవో 117ను వెంటనే రద్దు చేసి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యా విచ్ఛిన్నానికి కారణం అవుతున్న జీవోను తక్షణం రద్దు చేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 12వ తేదీలోగా అన్ని అసంబంధ విషయాలను సవరించి పగడ్బందీగా బదిలీలు ముగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు సతీష్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రమణ, నాయకులు వన్నప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ఆత్మకూరు : బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 ప్రకారం 18 ఏళ్లలోపు ఉన్న ఆడపిల్లలకు, 21ఏళ్లలోపు ఉన్న మగపిల్లలకు వివాహం చేయరాదన్నారు. ఒకవేళ చేస్తే తల్లిదండ్రులకు రెండేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటాయన్నారు. అలాంటి ప్రాంతాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు స్థానికులు ముందుకు రావాలన్నారు. ఇకపోతే రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమలత, ఎంపిడిఒ విజయ్‌ప్రసాద్, వైస్ ఎంపిపి విజయ్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ వరప్రసాద్, డాక్టర్ దయాకర్, ఇఒఆర్‌డి డి.సత్యబాబు వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపరాళ్లలో 'గడపగడపకూ'

రాయదుర్గంరూరల్ : మండలంలోని వేపరాల గ్రామంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విప్ కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం పథకాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి భీమేష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

గార్లదిన్నె: మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ ఉషారాణి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సమస్యలు, కరెంటు కోతలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ తేజోష్ణ, హౌసింగ్ డిఇ హౌసింగ్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు ఉరవకొండ విద్యార్థినులు

ఉరవకొండ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి ఇంటర్ ఫలితాల్లో కె.దేవి 975 (మార్కులు), ఆర్.పూజిత 910, స్రవంతి 770 మార్కులు సాధించిన విద్యార్థినులు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మమత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థినులకు ఈనెల 25న జరిగే కార్యక్రమంలో ఒక్కో విద్యార్థికి రూ.15 వేలతోపాటు మెమొంటోను అందించి సన్మానించనున్నట్లు తెలిపారు.

ప్రతిభా పురస్కారానికి దరఖాస్తు చేసుకోండి

అనంతపురం : టెన్త్‌లో 450, ఇంటర్‌లో 650 మార్కులు సాధించిన మహిళా విద్యార్థులు జూన్ 20వ తేదీలోపు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జోతిరావు పూలే ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పోతుల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పది, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు సెల్ నెంబర్లు 99499 28999, 91820 18677కు ఫోన్ చేసి వివరాలు అందజేయాలని కోరారు.

తైక్వాండో శిక్షకుల సమావేశం

అనంతపురం : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న కమిటీ హాల్‌లో మంగళవారం జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో శిక్షకుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ, వేసవి శిక్షణా శిబిరాల గురించి, జిల్లాలో అనుబంధ శిక్షణ క్లబ్‌ల గురించి చర్చించారు. ఈసమావేశంలో తైక్వాండో సంఘం జిల్లా అధ్యక్షుడు గురుస్వామి, శిక్షకులు శాంతరాజ్, రామాంజనేయులు, తులసి, కేశవయ్య, వెంకట్, మణీంద్ర, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు అన్యాయం

శింగనమల : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు సి.కేశవులు, ఎం.వెంకటప్ప విమర్శించారు. ఈమేరకు నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీలో చోటు కల్పించిందుకు మంగళవారం పలువురు టిడిపి నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనిసులును వేర్వేరుగా కలిసి శాలువాలు కప్పి బొకేలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పదవులు వచ్చేందుకు సహకరించిన కేశవరెడ్డి, దండు శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఒక్కరికీ వివరించి చైతన్యవంతులను చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ, వాణిజ్య విభాగం పార్లమెంట్ కార్యదర్శి డేరంగుల శంకరయ్య, చితంబరప్ప, వెంకప్ప, మౌల, గంపలయ్య, శ్రీకాంత్, పవన్, అదిత్య, అఖిల్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

బెళుగుప్ప : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వినాయక సీడ్స్ ద్వారా అందించే వేరుశనగ కాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం విత్తన వేరుశనగను శుభ్రం చేసి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్, ప్లాంట్ ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారిణి వాసుకి రాణి, ఎపి సీడ్స్ సూపర్‌వైజర్ సురేష్, ప్రాసెసింగ్ ప్లాంట్ మేనేజర్ వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'ను విజయవంతం చేద్దాం

కుందుర్పి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ విజయకుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలను పలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కారం చేసేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నారాయణస్వామి, ఇఒఆర్‌డి సదాశివ, డిప్యూటీ తహశీల్దార్, తిప్పేస్వామి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ దీపిక, వైద్యాధికారిణి ఆశాబేగం, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్

కళ్యాణదుర్గం : ఈనెల 29వ తేదీ నుంచి పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు బోరంపల్లి పాల్‌టెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ నుంచి ఏపీ ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల్లో కౌన్సెలింగ్ రుసుం చెల్లించవచ్చన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.250 చెల్లించి కౌన్సిలింగ్‌కు హాజరుకావచ్చని తెలిపారు. ఈ అవకాశాన్నివిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిందితులకు రిమాండ్

యాడికి : మండల పరిధిలోని పుప్పాల గ్రామానికి చెందిన వాలంటీర్ హర్షవర్ధన్‌ను అదేగ్రామానికి చెందిన విజయభాస్కర్, గంగిరెడ్డి కొట్టి గాయపరిచిన కేసులో రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.